# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 8-11-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:85 పేజీలు:68 వెల: రూ.1/-



**నేటి కందం-నేటికి అందం**

దీపావళి శుభదినమున
పాపావళి రూపుమాపి పరమాత్ముడు స
త్యాపతి పలు శుభముల నిడి
కాపాడును గాక జనుల కరుణామయుడై !!

(అందరికీ దీపావళి శుభాకాంక్షలు)

-రాధశ్రీ
సెల్:9494481210





**చురక**

బియ్యాన్ని బ్లాక్ చేస్తూ
భారీ దందా వేశాలు
ధరలు పెంచి వ్యాపారుల
దగుల్బాజీ మోసాలు.
అవినీతి అధికారుల
అండదండ భలే జోరు
కంచే చేను మేస్తుంటే
కట్టడెట్ల జరిగితీరు.


-వేల్పుల నారాయణ
9440433475






# 150 స్టాళ్లను సందర్శించిన సీఎం రేవంత్!

**హకీంపేటలో రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోకు శ్రీకారం**
**ఆధునిక వ్యవసాయ సాంకేతికత, ప్రత్యామ్నాయ పంటలపై ప్రదర్శనలు**
**రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి**
**మూడు రోజుల పర్యటనలో రూ.9,100 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**



హైదరాబాద్, నవంబర్ 7: తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలోని యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యామ్నాయ పంటలు, పారిశ్రామిక అవకాశాలను ఒకే వేదికపై పరిచయం చేసేలా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.


రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోలో మొత్తం 150 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగులో అనుసరించాల్సిన మెళకువలు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలను ఈ స్టాళ్ల ద్వారా ప్రదర్శిస్తున్నారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా నిపుణులు అవగాహన కల్పిస్తున్నారు.

మేళాను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ స్టాళ్లను సందర్శించారు. అక్కడ ప్రదర్శించిన వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక పరికరాలు, సాగు విధానాలను పరిశీలించారు. ప్రగతిశీల రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో మాట్లాడి కొత్త సాగు పద్ధతులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పుల గురించి తెలుసుకున్నారు. రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ఇలాంటి ప్రదర్శనలు కీలకమనే అభిప్రాయం వ్యక్తమైంది.

నవంబర్ 7 నుంచి 9 వరకు కొనసాగనున్న ముఖ్యమంత్రి పర్యటనలో కొడంగల్ నియోజకవర్గంలో సుమారు రూ.9,100 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, పారిశ్రామిక రంగాలతో పాటు మౌలిక వనతుల అభివృద్ధికి సంబంధించిన పనులు ఇందులో ఉన్నాయి. లచ్చర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది.

మూడు రోజుల పర్యటనలో భాగంగా రైతులు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి సమావేశాలు నిర్వహించనున్నారు. చివరి రోజైన నవంబర్ 9న భారీ రైతు బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి పది జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరుకానున్నట్లు సమాచారం.


**పాఠకులకు ప్రకటన కర్తలకు దీపావళి శుభాకాంక్షలు**




# ఆర్య క్షత్రియ సంఘానికి రూ.కోటి నిధుల మంజూరు



నిజామాబాద్, నవంబర్ 7: ఆర్య క్షత్రియ సంఘం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి నిధులు మంజూరు చేస్తూ జీవో నంబర్ 29ను విడుదల చేయడం పట్ల మేడ్చల్ జిల్లా ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు అంబీర్ ఉమాపతి రావు హర్షం వ్యక్తం చేశారు.

ఈ నిధుల మంజూరులో భాగస్వామిగా నిలిచిన తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన అంబీర్ ఉమాపతి రావు ప్రత్యేకంగా నిలిచారు. ఈ సందర్భంగా అంబీర్ ఉమాపతి రావు మాట్లాడుతూ ఆర్య క్షత్రియ సంఘానికై 20 ఏళ్ల నుండి పోరాటం చేస్తూ ఎన్నో ఒడిదుడుకుల మధ్యన, ఆర్య క్షత్రియ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తూ, గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వంతో చర్చలు జరిపిన అనంతరం ఆర్య క్షత్రియ భవనం కొసం, ఉప్పల్ భాగాయత్ లోఆర్య క్షత్రియ భవనానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు.

రాబోయే తరాలకు ఆర్య క్షత్రియ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యా పరంగా, హాస్టల్ పరంగా ఆర్య క్షత్రియ సంఘం తరఫున సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉంటాయని ఆయన తెలిపారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్, వి హనుమంతరావు, జాతీయ బీసీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్య క్షత్రియ సంఘానికి నిదుల మంజూరకు కృషి జరిగింది.

ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతిని సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామానికి చెందిన అంబీర్ ఉమాపతిరావు పాల్గొనడం విశేషం.

ఆర్య క్షత్రియ సంఘ అభివృద్ధికి ప్రభుత్వం కోటి నిధులు కేటాయించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ షేట్కార్ కు సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మోహన్ రావు, చందర్ రావు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికులతో కలిసి రాజ్‌నాథ్ దీపావళి వేడుకలు

**బాగ్‌డోగ్రాలో రక్షణ మంత్రి సందడి**
**దీపావళి వేళ వాయుసేన సిబ్బందితో రక్షణ మంత్రి ముచ్చట్లు**
**డ్రోన్ల దాడులు, సైబర్ ముప్పుల నేపథ్యంలో అప్రమత్తత కీలకమని వ్యాఖ్య**
**నవంబర్ 8న సిక్కింలోని షెరథాంగ్ వార్ మెమోరియల్ సందర్శన**
**దేశ రక్షణలో సైనికుల సేవలు, త్యాగాలకు జాతి గర్విస్తోందని ప్రశంస**



న్యూ ఢిల్లీ, నవంబర్ 7:దీపావళి పండుగ వేళ దేశ రక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సైనికులతో గడిపేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. శనివారం బాగ్‌డోగ్రా వైమానిక స్థావరాన్ని సందర్శించి భారత వైమానిక దళానికి చెందిన సిబ్బందితో ముచ్చటించారు. విధి నిర్వహణలో వారి అంకితభావం, నిబద్ధత, ఉత్సాహాన్ని ప్రశంసించారు. పండుగల సమయంలో దేశ ప్రజలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకొంటున్నారంటే అందుకు సాయుధ దళాల అప్రమత్తతే కారణమని పేర్కొన్నారు.

బాగ్‌డోగ్రా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో వాయుసేన సిబ్బందిని కలవడం ఆనందంగా ఉందని రాజ్‌నాథ్‌సింగ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు. దేశ గగనతలాన్ని నిరంతరం కాపాడుతూ భారత వైమానిక దళం అప్రమత్తత, నైపుణ్యం, సంసిద్ధతకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.

ప్రస్తుత సంక్లిష్ట భద్రతా పరిస్థితుల్లో అసమాన యుద్ధతంత్రాలు, డ్రోన్ల గుంపుల దాడులు, సైబర్ దాడుల వంటి ముప్పులు పెరుగుతున్నాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి నవాళ్లను ఎదుర్కొనేందుకు వైమానిక దళ సిబ్బందికి పరిసరాలపై నిరంతర అవగాహన, సైబర్ భద్రతా సామర్థ్యం ఎంతో అవసరమని వివరించారు. దేశ రక్షణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

ముందువరుసలో విధులు నిర్వహిస్తున్న సైనికులను కలవడం, వారి అంకితభావం, సేవా స్ఫూర్తి, ఉన్నతమైన మనోధైర్యాన్ని ప్రత్యక్షంగా చూడటం స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. దేశ సాయుధ దళాల ధైర్యసాహసాలు, నిస్వార్థ సేవలను యావత్ జాతి గర్వంగా భావిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైమానిక దళ సిబ్బంది ఆలపించిన పాటను కూడా ప్రశంసించారు. వారి గళంలో దేశభక్తి, గర్వం, విధి పట్ల నిబద్ధత ప్రతిబింబించాయని అభిప్రాయపడ్డారు.

దీపావళి సందర్భంగా శనివారం డార్జిలింగ్ ప్రాంతంలోని బాగ్‌డోగ్రా ఎయిర్‌ఫీల్డ్, సిలిగురి సమీపంలోని సుక్నాలో సైనికులతో రాజ్‌నాథ్‌సింగ్ సమావేశం కానున్నారు. వారితో ముచ్చటించి పండుగ శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. సైనికుల సేవలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి తెలుసుకోనున్నారు.

దీపావళి రోజైన నవంబర్ 8న సిక్కింలోని షెరథాంగ్ వార్ మెమోరియల్‌ను రాజ్‌నాథ్‌సింగ్ సందర్శించనున్నారు. దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన వీర సైనికులకు నివాళులర్పించనున్నారు. అనంతరం ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సైనికులతో సమావేశమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోనున్నారు. పండుగ వేళ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులతో గడపడం, వారి సేవలను గౌరవించడం ఈ పర్యటనలో ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.


ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు
శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి పేరుతో స్థాపించిన



**డా॥ పట్టాభి కళా పీఠము**
(ప్రతిభకు పట్టాభిషేకం)
(ర. 234/2010)

ఫ్లాట్ నెం. ఎ/404, శివ గ్రీన్ వ్యాలీ, గోరంట్ల, గుంటూరు - 522 034.

ఆహ్వానము

**డా॥ పట్టాభి జయంతి –**
**పట్టాభి అవార్డ్స్–2025 ప్రదానోత్సవ సభ**
**(సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేకం)**

తేది : **14-11-2026** (2వ శనివారం)
వేదిక : **పెన్షనర్ల భవనం**
తాలూకా కాంపౌండ్, బ్రాడీపేట, గుంటూరు.
సమయం : ఉదయం 10 గం॥లకు

**సభా కార్యక్రమం**

సభాధ్యక్షులు :
**డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్**
అధ్యక్షులు, డా॥ పట్టాభి కళాపీఠము

ముఖ్య అతిథి :
**గౌ॥ శ్రీమతి పాడపాటి తేజస్వినీ గారు**
అధ్యక్షురాలు, ఆం.ప్ర. సృజనాత్మక, సాంస్కృతిక సమితి, అమరావతి

విశిష్ట అతిథి :
**ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు**
ఉపకులపతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్


# వరంగల్‌లో విషాదం.. ఇద్దరు కూతుళ్లతో కలిసి పాకాల సరస్సులో దూకి తల్లి ఆత్మహత్య

వరంగల్, నవంబర్ 7: జిల్లాలోని ఖానాపురం మండలంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. పాకాల సరస్సులో తల్లి తన ఇద్దరు కూతుళ్లతో కలిసి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. సరస్సులో ముగ్గురు దూకినట్లు గుర్తించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. వారిని కాపాడేందుకు ప్రయత్నించేలోపే ముగ్గురూ మృత్యువాత పడినట్లు సమాచారం. అనంతరం స్థానికులు సరస్సులో గాలింపు చేపట్టి ముగ్గురి మృతదేహాలను బయటకు తీశారు. ఈ ఘటనతో ఖానాపురం మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతులు ఎవరనే విషయంపై ఆరా తీస్తూ వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే ప్రయత్నం చేస్తున్నారు. తల్లి తన ఇద్దరు కూతుళ్లతో కలిసి ఈ అఘాయిత్యానికి పాల్పడటానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కుటుంబ సమస్యలా, ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు చేపట్టారు.

# ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, నవంబర్ 7: ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో పరిశోధన, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతమైన మానవ వనరుల తయారీకి రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్?2047 విజన్‌లో భాగంగా గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా మారుస్తామని ఉద్ఘాటించారు. బ్యాంకింగ్, అంతర్జాతీయ చెల్లింపులు, డిజిటల్ వాలెట్లలో ఆర్థిఫిన్‌టెక్ సేవలు అందిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

హైదరాబాద్, నవంబర్ 7: హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో ఆర్థిఫిన్‌టెక్ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు.

# రోగ నిర్ధారణలో రేడియోగ్రఫీ పాత్ర అమోఘం

## (08 నవంబర్ "ప్రపంచ రేడియోగ్రఫీ దినం" సందర్భంగా)

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. వ్యాధి నిర్ధారణ, ఇమేజింగ్ టెక్నాలజీలు, శస్త్ర చికిత్సలు, ఔషధ రంగాల్లో పెనుమార్పులకు నాంది పలుకుతున్నాం. నేడు ఎక్స్-రే, ఎంఆర్ఐ లాంటి ముఖ్యమైన రేడియేషన్ ఆధారిత టెక్నాలజీలను రోగ నిర్ధారణలో వాడడంతో చికిత్సలకు మార్గం సుగమం అవుతున్నది. అత్యాధునిక వైద్యరంగంలో రేడియోగ్రాఫర్లు, రేడియోలాజిక్ టెక్నాలజిస్టుల పాత్రను కొనియాడడానికి ప్రతి ఏట 08 నవంబర్‌న విశ్వమానవాళి "ప్రపంచ రేడియోగ్రాఫర్స్ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. వరల్డ్ రేడియోగ్రఫీ డే-2026 ఇతివృత్తంగా "ఖచ్చితత్వం, పరిరక్షణ, రోగుల భద్రత : రోగ నిర్ధారణ వెనుక వృత్తి నిపుణులు" అనబడే థీమ్‌ను తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ రేడియోగ్రఫీ దినం సందర్భంగా చరేడియోలాజిక్ టెక్నాలజీ, ఎమెడికల్‌ఇమేజింగ్ లాంటి హాష్ ట్యాగ్‌లు వాడుతూ సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రచారం చేయడం పరిపాటి అవుతున్నది.

### ఎక్స్- కిరణాల ఆవిష్కర్త డబ్ల్యూ. సి. రాంటిజెన్:

1895, 08 నవంబర్‌న విల్‌హెమ్ కాన్రడ్ రాంటిజెన్ కృషి ఫలితంగా ఎక్స్-కిరణాల ఆవిష్కరణ జరగడం, వైద్య రంగంలో రోగ నిర్ధారణ సులభం కావడం అనే సందర్భాన్ని ఆసరాగా తీసుకొని 2004 నుంచి ప్రతి ఏట వరల్డ్ రేడియోగ్రఫీ డే పాటిస్తున్నాం. శస్త్ర చికిత్స చేయకుండానే రేడియేషన్ టెక్నాలజీని ఉపయోగించి రోగి శరీరం లోపల జరుగుతున్న మార్పులను, అవయవాల స్థితులను చూడగలగడంతో వ్యాధి వివరాలను తెలుసుకోవడం తేలికైంది. ఎక్స్-కిరణాలతో ప్రారంభమైన రేడియోషన్ ఆధారిత ఇమేజింగ్ టెక్నాలజీ ద్వారా సిటి-స్కాన్, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్ లాంటి రేడియోషన్ టెక్నిక్స్ అందుబాటులోకి రావడంతో వైద్యరంగం కొత్త పుంతలు తొక్కుతున్నది. క్యాన్సర్ ట్యూమర్స్, ఎముకలు విరగడం, న్యుమోనియా, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లను సులభంగా గుర్తించడం, తగు వైద్యాలను అందించడం నేటి విధానం అయ్యింది.

### రేడియోగ్రఫర్లకు కృతజ్ఞతలు తెలిపే సందర్భం:

ఆధునిక వైద్య రంగంలో రేడియోషన్ టెక్నాలజీ ప్రాధాన్యం పెరగడంతో సాధారణ రేడియోగ్రఫీ డిప్లమా కోర్సులతో పాటుగా వైద్య కళాశాలలు రేడియోలజీలో పిజి కోర్సులను సహితం ప్రారంభించడం చూసేతున్నాం. శరీరాన్ని తాకకుండా, దేహం లోపల అవయవాల పని తీరును, వాటిలో వచ్చిన మార్పులను తెలుసుకోవడానికి శరీర భాగాలకు రేడియోషన్‌ను పంపించి ఫలితాలను విశ్లేషిస్తున్నారు. నేటి డిజిటల్-ఏఐ యుగంలో వైద్యరంగం ఎంతో ప్రగతిని సాధించడం, చికిత్సలు సులభం కావడం, ప్రజారోగ్య పరిరక్షణ తేలిక కావడం లాంటివి సుసాధ్యం కావడానికి రేడియోగ్రాఫర్లు నిరంతరం కృషి చేస్తున్నారని గమనించి వారి కృషిని మెచ్చుకోవడం, వారిని ప్రోత్సహించడం లాంటివి ప్రపంచ రేడియోగ్రఫీ దినం రోజున నిర్వహిస్తున్నారు.

చూడలేని వాటిని చూడగలగడం, ముట్టుకోకుండానే వ్యాధి మర్మాన్ని తెలుసుకోవడం, క్షణాల్లో వ్యాధి నిర్ధారణ చేయగలగడం, వైద్యులు సరైన ఔషధాలను సూచించగలగడం లాంటివి రేడియోగ్రాఫర్ల కృషితోనే సాధ్యం అవుతున్నాయని గమనిస్తూ 08 నవంబర్‌న మన సమీప డయగ్నాస్టిక్ సెంటర్స్‌లో సేవలందిస్తున్న రేడియోగ్రాఫర్లను గుర్తించి వారిని సన్మానాలతో ప్రోత్సహిస్తూ, కృతజ్ఞతలు సహితం కెలియజేద్దాం, అనారోగ్యాలను తొలి దళలోనే నిర్ధారించుకొని తరిమేద్దాం.



-మధుపాళి
9949700037

# మై భారత్ 'వికసిత్ భారత్ యువ సంవాద్': ముగిసిన 'మీ ఓటు గురించి తెలుసుకోండి' ప్రచారం

న్యూ ఢిల్లీ, నవంబర్ 7:కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 'మేరా యువ భారత్' (మై భారత్) ద్వారా దేశవ్యాప్తంగా చేపట్టిన 'వికసిత్ భారత్ యువ సంవాద్: నో యువర్ ఓట్' ప్రచారం గురువారం ముగిసింది. 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 536 యువ సంవాద్ సదస్సులు నిర్వహించారు. 536 మంది యూత్ ఐకాన్ల భాగస్వామ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం 1,00,493 మంది యువతకు చేరువైంది. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న కళాశాలలు, విద్యాసంస్థల్లో ఎన్నికల ప్రక్రియపై చర్చలు చేపట్టారు. ముఖ్యంగా తొలిసారి ఓటు వేసే యువత తమ ఓటు హక్కు, ఎన్నికల విధానాలపై అవగాహన కల్పించి ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతంగా పాల్గొనేలా ప్రోత్సహించింది.

26.10.2026 నుంచి 05.11.2026 వరకు నిర్వహించిన ఈ ప్రచారం ద్వారా దేశవ్యాప్తంగా 500 విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, విద్యాసంస్థలకు ఈ ప్రచారాన్ని విస్తరించాలని లక్ష్యంగా నిర్దేశించు కున్నారు. ప్రచారం ముగింపు రోజు 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 123 యువ సంవాద్ సదస్సులు నిర్వహించారు. వాటిలో 22,588 మంది యువత, 123 మంది యూత్ ఐకాన్లు పాల్గొన్నారు.

గవర్నర్లు, కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. పంజాబ్ గవర్నర్, చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ గులాబ్ చంద్ కటారియా చండీగఢ్‌లో, నాగాలాండ్ గవర్నర్ శ్రీ నంద్ కిశోర్ యాదవ్ దిమాపూర్‌లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్, లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ తరణ్‌జిత్ సింగ్ సంధు విద్యార్థులతో సంభాషించారు. శ్రీ చౌదరి ధరమ్‌బీర్ సింగ్, శ్రీ ప్రదాన్ బారువా, శ్రీ రంజిత్ దత్తా, శ్రీమతి రూప్‌కుమారి చౌదరి, శ్రీ మహేష్ కశ్యప్‌తో సహా ఇతర పార్లమెంటు సభ్యులు వివిధ రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వివిధ రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో క్రీడా ప్రముఖులు, క్రీడారంగానికి చెందిన యూత్ ఐకాన్లు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. క్రీడల్లో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. పంజాబ్‌లో అంతర్జాతీయ రగ్బీ క్రీడాకారిణి అమన్‌దీప్ కౌర్ తన క్రీడా ప్రస్థానం గురించి తెలియజేశారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడల పాత్రను వివరించారు. మోగాలో రోయింగ్ స్టార్స్ ఐకాన్ శ్రీ కుల్వీందర్ సింగ్ విద్యార్థులతో సంభాషించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్పోర్ట్స్ ఐకాన్ భూమిక శుక్లా యువతతో ముచ్చటించారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన కార్యక్రమాలు సైక్లింగ్ క్రీడకు, ఖేలో ఇండియా లాంటి కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చాయి.

ఎన్నికల ప్రక్రియలపై సందేహాలను నివృత్తి చేసుకొనే, ఓటు హక్కు, పౌర బాధ్యతలపై చర్చించే, ప్రజాప్రతినిధులు, యూత్ ఐకాన్లతో నేరుగా సంభాషించే అవకాశాన్ని యువతకు ఈ యువ సంవాద్ కార్యక్రమాలు అందించాయి. అలాగే, ప్రామాణిక వనరుల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం, విచక్షణతో వ్యవహరించడం లాంటి అంశాలకు ఈ సదస్సులు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చాయి. క్విజ్‌లు, ప్రశ్నోత్తరాల సమయం, ప్రజాస్వామ్య ప్రతిజ్ఞ, మై భారత్ పోర్టల్లో నమోదు ప్రక్రియ ఈ ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఉన్నాయి.

### ఖనిజ అన్వేషణను వేగవంతం చేసేందుకు కేంద్ర - రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని శ్రీ జి. కిషన్ రెడ్డి పిలుపు

న్యూ ఢిల్లీ, నవంబర్ 7:గోవాలో గనుల శాఖ మంత్రుల నాలుగో సమావేశం ముగిసింది. రెండో రోజు గనుల రంగం అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాధాన్య అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో తెలంగాణ, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ సహా పలు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆయా రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్రాల్లోని ప్రధాన సమస్యలను ప్రస్తావించడంతో పాటు అనుభవాలను పంచుకున్నారు. గనుల రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, అందుబాటులో ఉన్న అవకాశాలపై చర్చించారు.

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యంగా కీలక ఖనిజాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఖనిజ అన్వేషణను వేగవంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గనుల ద్వారా రాష్ట్రాల ఆదాయాన్ని పెంచడం, గనుల ప్రణాళికను మెరుగుపరచడం, గనుల మూసివేత ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయడం గురించి కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే మాట్లాడుతూ, గనుల రంగానికి సంబంధించిన కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు, ఖనిజాల విషయంలో దేశం స్వావలంబన సాధించే దిశగా రాష్ట్రాలన్నీ సమష్టిగా కృషి చేయాల్సిన ప్రాధాన్యతను వివరించారు.

గనుల శాఖ కార్యదర్శి శ్రీ కేశవ చంద్ర మాట్లాడుతూ, సమావేశంలో పాల్గొన్న రాష్ట్రాలు ప్రస్తావించిన సమస్యలు, చేసిన సూచనలను తమ శాఖ పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా జాప్యాలు, విధానపరమైన అడ్డంకుల వంటి సమస్యలను మెరుగైన సమన్వయం, సకాలంలో పరిష్కార చర్యల ద్వారా అధిగమించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కేంద్ర- రాష్ట్రాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, కీలక సమస్యలను పరిష్కరించడం, భారత గనుల రంగ అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి అంశాలపై మరింత నిబద్ధతను చాటుతూ రెండో రోజు చర్చలు, మొత్తం సమావేశం సానుకూల వాతావరణంలో ముగిశాయి. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనకు అనుగుణంగా ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని సమావేశం పునరుద్ఘాటించింది

# దీర్ఘకాలిక అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



ఆదిలాబాద్, నవంబర్ 7: దీర్ఘకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన టేకుమెట్ల రమేష్ (48) గత రెండేళ్లుగా కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు.

కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంటి సమీపంలోని పెరట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌లో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య సుశీల, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ అన్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కేంద్ర మంత్రి అధ్యక్షతన సమావేశమైన ఎన్ఎఫ్‌డీబీ 13వ పాలక మండలి

న్యూ ఢిల్లీ, నవంబర్ 7:కేంద్ర మత్స్య పరిశ్రమ, పశు పోషణ, పాడి పరిశ్రమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ అధ్యక్షతన జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి మండలి (ఎన్ఎఫ్‌డీబీ) 13వ పాలక మండలి సమావేశాన్ని 2026 నవంబర్ 5న హైదరాబాద్‌లోని ఎన్ఎఫ్‌డీబీలో గల పద్మశ్రీ డాక్టర్ అయ్యప్పన్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు.

ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వంలో పశు పోషణ, పాడి అభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వంలో మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ గేబ్రియల్ డెన్‌వాంగ్ వాంగ్‌సు, త్రిపుర ప్రభుత్వంలో మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ సుధాంశు దాస్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల మత్స్య పరిశ్రమ విభాగ ప్రతినిధులతో పాటు, ఎన్ఎఫ్‌డీబీ పాలక మండలికి చెందిన 13 మంది ప్రభుత్వేతర సభ్యులు పాలుపంచుకున్నారు.

సమావేశంలో మరింత మంది చేపల రైతులకు ప్రభుత్వ పథకాలు, సేవల పూర్తి ప్రయోజనాలను అందజేయడానికి ప్రాధాన్యాన్ని ఇస్తూ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో సన్నిహిత సమన్వయాన్ని నెలకొల్పు కొనేందుకు ఒక క్రియాత్మక అభివృద్ధి సంస్థగా ఎన్ఎఫ్‌డీబీ తన పాత్రను బలోపేతం చేసుకోవాలని కేంద్ర మత్స్య పరిశ్రమ, పశు పోషణ, పాడి పరిశ్రమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ పిలుపునిచ్చారు. మత్స్య కారుల ఆదాయాన్ని, జీవనోపాధి భద్రతను ఇప్పటి కన్నా పెంపొందించడానికి నిర్దేశిత ప్రాజెక్టులను అనుకున్న సమయానికి కార్య రూపంలోకి తీసుకురావాలని, నిధులను వక్కాగా వినియోగించాలని మంత్రి స్పష్టం చేశారు. ఉత్పాదన, సరఫరా, వినియోగం మధ్య అంతరాలను తొలగించడానికి స్వయంసమృద్ధి సాధన దిశగా పయనించడానికి ఈశాన్య ప్రాంతాలతో పాటు దేశంలో ఇతర రాష్ట్రాలకు ప్రత్యేక సహాయాన్ని అందజేయడంపై శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చేపల ఉత్పాదన 2019-20లో 141.64 లక్షల టన్నుల స్థాయి నుంచి ప్రస్తుతం 197.75 లక్షల టన్నులకు చేరిన సంగతిని ప్రస్తావిస్తూ... ఉత్పాదన, ఉత్పాదకత.. ఈ రెండిటిని మరింతగా పెంపొందించవలసిందిగా కేంద్ర మంత్రి సూచించారు. మరింత ప్రగతిని సాధించేలా ఎన్ఎఫ్‌డీబీ భావి కార్యకలాపాలు, కార్యక్రమాలను రూపొందించుకోవటం ముఖ్యమని ఆయన అన్నారు.

చేపలు, రొయ్యల పెంపకాన్ని విస్తరించడానికి, సీఫుడ్ ఎగుమతులను పటిష్టపరచడానికి మత్స్య పరిశ్రమ విభాగం, రాష్ట్రాలు చేస్తున్న కృషిని మత్స్య పరిశ్రమ, పశు పోషణ, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖలో మత్స్య పరిశ్రమ విభాగ కార్యదర్శి (మత్స్య పరిశ్రమ) డాక్టర్ అభిలాక్ష్ లిఖి వివరించారు. ఈ ఉత్పాదనల ఎగుమతుల విలువ ప్రస్తుతం సుమారు రూ.70,000 కోట్లుగా ఉందని ఆయన తెలిపారు. వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి మండలి (ఎన్ఎఫ్‌డీబీ) డిజిటల్ మాధ్యమంలో తన ఉనికిని బలోపేతం చేసుకోవాలని ఆసక్తిదారు వర్గాల సహకారాన్ని అందుకొనే, వాటి అభిప్రాయాలను సేకరించే యంత్రాంగాలను సరళతరం చేయాలని ఆయన సూచించారు. మత్స్య కారుల ఆదాయాన్ని, జీవనోపాధి భద్రతను ఇప్పటి కన్నా పెంపొందించడానికి నిర్దేశిత ప్రాజెక్టులను అనుకున్న సమయానికి కార్య రూపంలోకి తీసుకురావాలని, నిధులను వక్కాగా వినియోగించాలని మంత్రి స్పష్టం చేశారు. ఉత్పాదన, సరఫరా, వినియోగం మధ్య అంతరాలను తొలగించడానికి స్వయంసమృద్ధి సాధన దిశగా పయనించడానికి ఈశాన్య ప్రాంతాలతో పాటు దేశంలో ఇతర రాష్ట్రాలకు ప్రత్యేక సహాయాన్ని అందజేయడంపై శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చేపల ఉత్పాదన 2019-20లో 141.64 లక్షల టన్నుల స్థాయి నుంచి ప్రస్తుతం 197.75 లక్షల టన్నులకు చేరిన సంగతిని ప్రస్తావిస్తూ... ఉత్పాదన, ఉత్పాదకత.. ఈ రెండిటిని మరింతగా పెంపొందించవలసిందిగా కేంద్ర మంత్రి సూచించారు. మరింత ప్రగతిని సాధించేలా ఎన్ఎఫ్‌డీబీ భావి కార్యకలాపాలు, కార్యక్రమాలను రూపొందించుకోవటం ముఖ్యమని ఆయన అన్నారు.

చేపలు, రొయ్యల పెంపకాన్ని విస్తరించడానికి, సీఫుడ్ ఎగుమతులను పటిష్టపరచడానికి మత్స్య పరిశ్రమ విభాగం, రాష్ట్రాలు చేస్తున్న కృషిని మత్స్య పరిశ్రమ, పశు పోషణ, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖలో మత్స్య పరిశ్రమ విభాగ కార్యదర్శి (మత్స్య పరిశ్రమ) డాక్టర్ అభిలాక్ష్ లిఖి వివరించారు. ఈ ఉత్పాదనల ఎగుమతుల విలువ ప్రస్తుతం సుమారు రూ.70,000 కోట్లుగా ఉందని ఆయన తెలిపారు. వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి మండలి (ఎన్ఎఫ్‌డీబీ) డిజిటల్ మాధ్యమంలో తన ఉనికిని బలోపేతం చేసుకోవాలని, ఆసక్తిదారు వర్గాల సహకారాన్ని అందుకొనే, వాటి అభిప్రాయాలను సేకరించే యంత్రాంగాలను సరళతరం చేయాలని ఆయన సూచించారు. మత్స్య పరిశ్రమకు సంబంధించిన విధానాలను, కార్యక్రమాలను నిరంతర ప్రాతిపదికన మెరుగుపరచడానికి రాష్ట్రాలతో క్రమం తప్పక సంప్రదింపులు జరుపుతుండాలని, ఆసక్తిదారు వర్గాల స్పందనను తెలుసుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. సహకార సంఘాలు, ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు (ఎఫ్‌పీవోలు), అంకుర సంస్థలు, ప్రయివేటు రంగంలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి పెట్టుబడు లు ఇప్పటి కన్నా ఎక్కువ స్థాయిలో రావాలని ఆయన అన్నారు.

మత్స్య పరిశ్రమలో మౌలిక సదుపాయాల కల్పనను బలోపేతం చేయాల్సివుందన్న అభిప్రాయాన్ని రాష్ట్రాల మత్స్య పరిశ్రమ శాఖ మంత్రులు వ్యక్తం చేశారు. చేపల బజారులు, ఏకీకృత ఆక్వా పార్కులను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వ మద్దతు నిరంతర ప్రాతిపదికన అందాలని విజ్ఞప్తి చేశారు. అమృత్ సరోవరాలను, రిజర్వాయర్లను, తదితర జల వనరులను మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రభావవంతమైన రీతిలో ఉపయోగించుకోవడానికి మత్స్య పరిశ్రమ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో మెరుగైన సమన్వయం అవసరమని కూడా వారు స్పష్టంచేశారు. మత్స్య కారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, మహిళలు, స్వయం సహాయ బృందాలు, అధికారులకు అంతర్ రాష్ట్రీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో ఇతోధిక శిక్షణను ఇవ్వడమే కాకుండా, సామర్థ్యాలను కూడా పెంపొందింపచేయాలని మంత్రులు అన్నారు. 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన' (పీఎమ్ఎమ్ఎస్‌వై) లబ్ధిదారులకు నిరంతర శిక్షణనివ్వాలని కోరారు. పోషణ చైతన్య ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ, చేపల వాడకాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు.మత్స్య పరిశ్రమ, చేపలు-రొయ్యల పెంపకం రంగంలో మండలి ప్రధానంగా అమలు చేస్తున్న కార్యకలాపాలు, సాధించిన విజయాలను ఎన్ఎఫ్‌డీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ బిజయ్ కుమార్ బెహెరా సంక్షిప్తంగా వివరించారు.

# టెక్నీషియన్ల ముసుగులో చోరీ

### రిమ్స్‌లో వెంటిలేటర్లను ఎత్తుకెళ్లిన దుండగులు
### అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు..
### ఆదిలాబాద్ రిమ్స్‌లో రూ.32 లక్షల విలువైన వైద్య పరికరాల అపహరణ కేసు ఛేదన
### ఇద్దరు నిందితుల గుర్తింపు
### సూటు, బూటు.. బుల్లెట్‌పై వచ్చి ఆస్పత్రిలోకి ప్రవేశం
### హైదరాబాద్ వ్యాపారికి చోరీ చేసిన పరికరాల విక్రయం..
### పోలీసుల తనిఖీల్లో పట్టుబాటు
### మరో నిందితుడు అభిజిత్ పరారీ..
### మీడియా సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడి


ఆదిలాబాద్, నవంబర్ 7: ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో కలకలం రేపిన వెంటిలేటర్ల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. టెక్నీషియన్ల ముసుగులో ఆస్పత్రిలోకి ప్రవేశించి విలువైన వైద్య పరికరాలను అపహరించిన అంతర్రాష్ట్ర ముఠా గుట్టును రట్టు చేశారు. సుమారు రూ.32 లక్షల విలువైన వెంటిలేటర్లు, ఇతర వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన నిందితులకు గతంలో మహారాష్ట్రతోపాటు నిజామాబాద్‌లో జరిగిన చోరీ కేసులతోనూ సంబంధం ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని తెలిపారు.

గత నెల 30న మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు చెందిన సజ్జన్ బాసన్ మోతే, అభిజిత్ అనే వ్యక్తులు ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. సూటు, బూటు ధరించి, టెక్నీషియన్లుగా పరిచయం చేసుకుంటూ బుల్లెట్‌పై ఆస్పత్రిలోకి ప్రవేశించారు. రోగులకు చికిత్స అందిస్తున్న సమయంలో ఎవరూ అనుమానించకుండా ఆర్ఐసీయూ విభాగంలోకి వెళ్లారు. అక్కడ చికిత్స కోసం వినియోగిస్తున్న వైండ్‌రే కంపెనీకి చెందిన నాలుగు వెంటిలేటర్లతోపాటు ఇతర వైద్య పరికరాలను అపహరించారు. పట్టపగలే ఈ చోరీ జరగడం ఆస్పత్రి వర్గాల్లో కలకలం రేపింది.



చోరీ చేసిన వెంటిలేటర్లను విక్రయించేందుకు నిందితులు హైదరాబాద్‌కు చెందిన మెడికల్ ఎక్విప్‌మెంట్ సేల్స్ అండ్ సర్వీస్ వ్యాపారి కొండారెడ్డిని సంప్రదించారు. ఒక్కో వెంటిలేటర్‌ను రూ.5 లక్షల చొప్పున విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అనంతరం చోరీ చేసిన వైద్య పరికరాలను కారులో తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లండగా ఆదిలాబాద్ ఆర్టీఏ కార్యాలయం నమీపంలో పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని తనిఖీ చేయడంతో చోరీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

రిమ్స్ డైరెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలతో విచారణ జరిపి నాలుగు రోజుల్లోనే కేసును ఛేదించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. నిందితుల నుంచి రూ.32 లక్షల విలువైన వెంటిలేటర్లు, ఇతర వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా నాగ్‌భీడ్ ప్రాంతంలోనూ ఈ ముఠా చోరీకి పాల్పడినట్లు విచారణలో గుర్తించామని చెప్పారు. అభిజిత్ అనే నిందితుడు పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలిస్తున్నామని వెల్లడించారు.



# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు..

**ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**బీఆర్ఎస్ హయాంలో రాజులా బతికారు!**

**యూరియా కొరత, విద్యుత్ కోతలతో అన్నదాతలకు ఇబ్బందులు**

**కాళేశ్వరం నీటిని వినియోగించకుండా వృథా చేస్తున్నారు.. ఎస్సారెస్పీకి 90 టీఎంసీల నీటిని ఎత్తిపోయలేదు**

**మేడిగడ్డ మరమ్మతులను పట్టించుకోకుండా తమ్మిడిహట్టి పేరుతో కొత్త ప్రతిపాదనలు**

**రైతుబంధు, 24 గంటల విద్యుత్, సాగునీటి కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తాం: ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**ఈ నెల 11న నిర్మల్‌లో బీఆర్ఎస్ రైతు గర్జన.. ముఖ్య అతిథిగా కేటీఆర్**

**సభను విజయవంతం చేయాలని రైతులు, ప్రజలకు పిలుపు**



ఆదిలాబాద్, నవంబర్ 7: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు యూరియా కొరత, విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతును రాజులా చూసుకుంటే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాలపాలు చేస్తోందని విమర్శించారు. రైతుబంధు, 24 గంటల విద్యుత్, సాగునీటి హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

శనివారం నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈ నెల 11న నిర్వహించనున్న రైతు గర్జన సభాస్థలికి భూమిపూజ చేశారు. అనంతరం మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్, పార్టీలో చేరిన వినయ్ రెడ్డి తదితరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతాంగ సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు అందించారని ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. అప్పట్లో రైతులు ఫోన్ చేస్తే ఎరువుల సంచులను ఆటోల ద్వారా పొలాల వద్దకే పంపించేవారని తెలిపారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు రోజుల తరబడి దుకాణాల వద్ద క్యూలలో నిలబడాల్సి వస్తోందని, చెప్పులు, పాస్ పుస్తకాలు పెట్టి గంటల తరబడి నిరీక్షిస్తున్నారని అన్నారు. యాప్‌ల పేరుతో సర్వర్లు పనిచేయకపోవడంతో ఒక్కో రైతుకు పరిమితంగా ఎరువుల బస్తాలు ఇస్తున్నారని విమర్శించారు. రైతుబంధు సకాలంలో అందించకపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారని ఆరోపించారు.మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించి, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భ జలాల పెంపునకు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ బృందం కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బ్యారేజీని క్షేత్రస్థాయిలో పరిశీలించిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద ప్రతిరోజూ సుమారు 22 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నా కన్నెపల్లి మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయడం లేదని ఆరోపించారు. వర్షాకాలంలో రోజుకు 10 నుంచి 11 టీఎంసీల నీరు వృథాగా దిగువకు వెళ్లిపోయినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) పునర్జీవ పథకం కింద నిర్మించిన రివర్స్ పంపింగ్ వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం వినియోగించుకోవడం లేదని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. వర్షాకాలంలో 90 రోజులపాటు రోజుకు ఒక టీఎంసీ చొప్పున మొత్తం 90 టీఎంసీల నీటిని ఎస్సారెస్పీలోకి ఎత్తిపోయే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో కాకతీయ, సరస్వతి కాల్వల ఆయకట్టుతోపాటు లిఫ్ట్ ఇరిగేషన్ ఆధారిత చెరువులకు నీరందించే అవకాశం కోల్పోయామని పేర్కొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లకు ఏర్పడిన పగుళ్ల మరమ్మతులను మూడేళ్లుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే తమ్మిడిహట్టి ప్రాజెక్టు పేరుతో కొత్త ప్రతిపాదనలు తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 8,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అందుబాటులోకి తెచ్చామని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణి బొగ్గును ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తూ, రాష్ట్రంలోని విద్యుత్ ప్లాంట్లకు సరఫరా చేయడంలో విఫలమైందని ఆరోపించారు. బొగ్గు కొరత కారణంగా ప్లాంట్లను నిలిపివేయడంతో రాష్ట్రంలో ఆరు నుంచి ఏడు గంటల విద్యుత్ కోతలు ఏర్పడ్డాయని విమర్శించారు.రైతాంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్, సకాలంలో రైతుబంధు, సరిపడా యూరియా, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించాలనే డిమాండ్ల సాధనకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని ప్రశాంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం నిర్మల్ మినీ స్టేడియంలో నిర్వహించనున్న రైతు గర్జన బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. ఇప్పటికే మంచిర్యాలలో బొగ్గు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ఆదిలాబాద్‌లో రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు.

# భారతదేశ రసాయన మరియు పెట్రోకెమికల్ రంగం: పారిశ్రామిక వృద్ధికి పునాది

న్యూ ఢిల్లీ, నవంబర్ 7:భారతదేశ రసాయన మరియు పెట్రోకెమికల్ పరిశ్రమ, తయారీ, వ్యవసాయం మరియు పారిశ్రామిక అభివృద్ధికి ఒక ముఖ్యమైన స్తంభం. దీని ఉత్పత్తులు ఫార్మాస్యూటికల్స్, వస్త్ర పరిశ్రమ, నిర్మాణం, ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ మరియు వినియోగ వస్తువులతో సహా విభిన్న రంగాలకు సేవలు అందిస్తాయి. ప్రపంచంలో రసాయనాలను ఉత్పత్తి చేసే దేశాలలో భారతదేశం ఆరవ స్థానంలో మరియు ఆసియాలో నాల్గవ స్థానంలో ఉంది. ఈ రంగం ప్రస్తుత విలువ సుమారు 220 బిలియన్ డాలర్లు. ఇది 2030 నాటికి 300 బిలియన్ డాలర్లకు మరియు 2040 నాటికి 1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.




ప్రత్యేక రసాయన విభాగాలలో కూడా భారతదేశం ప్రముఖ స్థానాలను కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా రంగుల (డైస్) తయారీదారు మరియు ఎగుమతిదారులలో ఇది రెండవ అతిపెద్ద దేశం మరియు వ్యవసాయ రసాయనాల (ఆగ్రోకెమికల్స్) ఎగుమతిదారులలో 3వ అతిపెద్ద దేశం. ఈ రంగంలో సుమారు 13,000 పెద్ద తరహా యూనిట్లు మరియు 4.45 లక్షల సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (ఓఓఇలు) ఉన్నాయి. రసాయన తయారీ, పరిశోధన మరియు పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అనేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. వీటిలో ప్రత్యేక రసాయన పార్కులు, నిధుల అవకాశాలు మరియు నాణ్యత, పెట్టుబడులను ప్రోత్సహించే చర్యలు ఉన్నాయి. ఈ ప్రయత్నాలన్నీ కలిసి ప్రపంచ విలువ గొలుసులలో భారతదేశ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించబడ్డాయి.

దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి పెట్టుబడి, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మరియు అనుకూలమైన విధాన వాతావరణం అవసరం. భారతదేశం చాలా రసాయన రంగాలకు ఆటోమేటిక్ రూట్ ద్వారా 100% ఎఫ్‌డిఐని అనుమతిస్తుంది. ఆటోమేటిక్ రూట్ కింద, భారతదేశం వెలుపల నివసించే వ్యక్తి చేసే పెట్టుబడికి ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి అవసరం లేదు. 2004?2014 మధ్య నమోదైన ?45,240 కోట్ల ఎఫ్‌డిఐ ప్రవాహాల కంటే రెట్టింపుకు పైగా, 2014?2026 మధ్య కాలంలో ?1,04,895 కోట్ల ఎఫ్‌డిఐ ప్రవాహాలు చేరుకున్నాయి.

ప్రధాన రసాయనాలు మరియు పెట్రోకెమికల్స్ ఉత్పత్తి 2015?16లో 45,638 వేల మెట్రిక్ టన్నుల (ఓ) నుండి 2024?25 నాటికి 58,617 వేల ఓకి పెరిగింది. ఈ ఊపు, పారిశ్రామిక సామర్థ్యాన్ని విస్తరించడానికి, ప్రత్యేక తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయడానికి మరియు ఈ రంగం అంతటా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలకు తోడ్పడుతుంది. పెట్రోలియం, రసాయనాలు మరియు పెట్రోకెమికల్స్ పెట్టుబడి ప్రాంతాల (ఖఅఖఎఖీఐ) భావన, ఈ రంగాన్ని సమగ్ర పద్ధతిలో ప్రోత్సహించడమే. ఖఅఖఎఖీ అనేది ప్రత్యేకంగా నిర్దేశించబడిన ఒక పెట్టుబడి ప్రాంతం, దీని విస్తీర్ణం సుమారు 250 చదరపు కిలోమీటర్లు ఉంటుంది మరియు ఇందులో దాదాపు 40% ప్రాంతం ప్రాసెసింగ్ కార్యకలాపాల కోసం కేటాయించబడి ఉంటుంది. ఖఅఖఎఖీలు ఉమ్మడి మౌలిక సదుపాయాలు, ప్రాథమిక వినియోగ సేవలు మరియు సహాయక సేవలతో కూడిన క్లస్టర్-ఆధారిత విధానాన్ని అనుసరిస్తాయి. వీటిలో రోడ్లు, రైలు నెట్‌వర్క్‌లు, ఓడరేవులు, ఉమ్మడి వ్యర్థ జల శుద్ధి కర్మాగారాలు మురుగునీటి పారవేత ప్లాంట్లు, నీటి సరఫరా మరియు ఆవిరి ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయి.

## జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ నౌక 'అమిని' భారత నౌకాదళానికి అందజేత

న్యూ ఢిల్లీ, నవంబర్ 7:కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్, ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) సంస్థ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించి, నిర్మించిన జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ కార్యకలాపాల కోసం ఉద్దేశించిన షాలో వాటర్ క్రాఫ్ట్ (ఏఎస్‌డబ్ల్యూ ఎస్‌డబ్ల్యూసీ) నౌకల్లో ఒకటైన 'అమిని' ని 2026 నవంబర్ 5న భారత నౌకాదళానికి అందజేశారు.

కోల్‌కతాలోని జీఆర్ఎస్ఈ నంత్ర నిర్మించిన ఈ యుద్ధనౌకలను ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ (ఐఆర్ఎన్) వర్గీకరణ నిబంధనలకు అనుగుణంగా రూపొందించి, నిర్మించారు.

వాటర్‌జెట్ ప్రొపల్షన్ వ్యవస్థతో నడిచే ఈ నౌకలు.. భారత నౌకాదళానికి చెందిన అతిపెద్ద యుద్ధనౌకల్లో ఒకటి. అత్యాధునిక తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, సోనార్లతో వీటిని రూపొందించారు. ఇవి సముద్రగర్భంలోని ముప్పులను సమర్థంగా గుర్తించి, ఎదుర్కొనే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ నౌక భారత నౌకాదళ జలాంతర్గామి వ్యతిరేక కార్యకలాపాలు, తీర ప్రాంత నిఘా, సముద్రంలో మందుపాతరలు అమర్చే సామర్థ్యాలను మరింత బలోపేతం చేయనుంది.

'అమిని' అనే పేరు కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్‌లోని అమిని ద్వీపం నుంచి తీసుకున్నారు. గతంలో 2002లో సేవల నుంచి విరమించిన పెట్యా- III తరగతికి చెందిన జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ నౌక ఐఎన్ఎస్ అమిని పేరును కొనసాగిస్తూ ఈ నౌకకు అదే పేరు పెట్టారు. తద్వారా భారత నౌకాదళంలో విశిష్టమైన పేర్ల వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు.

'అమిని' నౌక అందజేత స్వదేశీ యుద్ధనౌకల నిర్మాణంలో భారత నౌకాదళం సాధిస్తున్న మరో కీలక మైలురాయి. కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా ఈ నౌకను నిర్మించారు. ఇందులో 80 శాతానికి పైగా స్వదేశీ విడిభాగాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించారు. ఇది దేశీయ రక్షణ తయారీ రంగం పెరుగుతున్న సామర్థ్యానికి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించే దిశగా సాగుతున్న ప్రయత్నాలకు నిదర్శనంగా నిలుస్తోంది.

## ఉక్కు మంత్రిత్వ శాఖ పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కార ప్రత్యేక ప్రచారం 6ను విజయవంతంగా ముగించింది

న్యూఢిల్లీ, నవంబర్ 7:ఉక్కు మంత్రిత్వ శాఖ, పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కార ప్రత్యేక ప్రచారం 6ను 2026 అక్టోబర్ 2 నుండి 31 వరకు విజయవంతంగా నిర్వహించింది. పెండింగ్‌లో ఉన్న కేసుల ను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా పాలనను క్రమబద్ధీకరించడం, అధికారిక కార్యకలాపాలలో పరిశుభ్రత మరియు సామర్థ్యాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించిన ఈ ప్రచారంలో ఉక్కు మంత్రిత్వ శాఖ మరియు దాని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు చురుకుగా పాల్గొన్నాయి.

ఈ ప్రచారం స్వచ్ఛతను సంస్థాగతం చేయడం మరియు పార్లమెంట్ సభ్యులు ప్రధానమంత్రి కార్యాలయం , ఎఐఖలు మరియు క్యాబినెట్, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అఖఉ ఖీంటూ కేసులతో సహా వివిధ వర్గాలలోని పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కోవా లక్ష్మి

**బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ తరపున రూ.లక్ష ఆర్థిక సాయం.. బట్టలు అందజేత**



ఆదిలాబాద్, నవంబర్ 7: లింగాపూర్ మండల పరిధిలోని మూలగూడ గ్రామానికి చెందిన కొడప దుర్గాబాయి మారు దంపతుల చిన్నారి రెండు నెలల క్రితం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఏసీ పేలిన ఘటనలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి శుక్రవారం మూలగూడ గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడంతో పాటు మనోధైర్యం కల్పించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరపున బాధిత కుటుంబానికి రూ.లక్ష నగదుతో పాటు బట్టలు అందజేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతిరావు, సర్పంచ్ రాజశేఖర్, భగవంతరావు, గణపత్, లక్ష్య, రాహుల్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నివారణ చర్యలతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం, ఆయుర్వేదంపై వచ్చిన వ్యాసాన్ని ప్రస్తావించిన ప్రధానమంత్రి

న్యూ ఢిల్లీ, నవంబర్ 7:ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆ దిశగా ముందుజాగ్రత్త చర్యలను తీసుకోవడం ఎంత ముఖ్యమో ఆయుర్వేదం స్పష్టంగా బోధిస్తున్నదని ఆ వ్యాసంలో వివరించారు. మనం ఆరోగ్యకరమైన అలవాట్లు చేసుకోవాలని, ఏమి తింటున్నామన్నది జాగ్రత్తగా గమనించి మరీ భుజించాలని, క్రమం తప్పక యోగాభ్యాసం చేస్తుండాలని, మానవశరీరానికి తగినంత నిద్ర కూడా అవసరమేనని, నిర్దిష్ట గడువుల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆ వ్యాసం సూచిస్తోంది.

అంతేకాకుండా ఆహ్వల ఆరోగ్య పరిరక్షణ ప్రాధాన్యాన్ని తెలుసుకొని డబ్బును పెట్టుబడి పెట్టాలని, కుటుంబ సభ్యులకు స్వస్థ భవిష్యత్తును అందించాలని కూడా ఆ వ్యాసం చెబుతోంది.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రధానమంత్రి కార్యాలయం ఒక సందేశాన్ని పొందుపరుస్తూ ఇలా పేర్కొంది:

''ఈ ధన్‌తేరస్ నాడు, ఆరోగ్య సంరక్షణ దిశగా చొరవ తీసుకోండి.

ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ వ్యాధుల బారిన పడకుండా జీవించడం ఎందుకు అవసరం అనే విషయాలకు ఆయుర్వేదంలో ప్రాధాన్యాన్నిచ్చారని కేంద్ర మంత్రి శ్రీ ప్రతాప్‌రావ్ చెబుతున్నారు. మనం తినే పదార్థాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలు.. క్రమం తప్పక యోగా చేయడం, తగినంత నిద్రపోయే అలవాటును చేసుకోవడం, నిర్దిష్ట గడువుల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వరకు.. ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించవలసిందిగా మంత్రి మనకు సూచనలు చేశారు.

మన ప్రియతముల ఆరోగ్యం, మన కుటుంబ సభ్యులకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించడం అత్యంత ప్రాధాన్యం గల అంశాలు. దీనిని దృష్టిలో పెట్టుకొని తదనుగుణంగా అవసరమైన చొరవను మనమందరం ఇప్పుడే తీసుకుందాం రండి.''

# పోలీస్ సిబ్బందికి అండగా ఉంటాం

**గాయపడిన హోంగార్డుకు రూ.40 వేల ఆర్థికసాయం-కరీంనగర్ సీపీ గౌస్ ఆలమ్**



కరీంనగర్, నవంబర్ 7:పోలీస్ సిబ్బందికి ఎల్లవేళలా అండగా ఉంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలమ్ తెలిపారు. ఇటీవల విధులు ముగించుకుని ఇంటికి వెళుండగా రోడ్డు ప్రమాదానికి గురై చేయి విరిగిన సైదాపూర్ పోలీస్‌స్టేషన్ డ్రైవర్, హోంగార్డు ఎండీ ముజీబ్‌కు పోలీస్ శాఖ అండగా నిలిచింది. సీపీ గౌస్ ఆలమ్ ఐపీఎస్ మానవతా దృక్పథంతో స్పందించి, హోంగార్డుల సంక్షేమ నిధి నుంచి రూ.40 వేల ఆర్థికసాయం మంజూరు చేశారు.

ఈ నెల 2వ తేదీన సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు ముగించుకున్న హోంగార్డు ఎండీ ముజీబ్ ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా, మెట్టుపల్లి వద్ద ఎదురుగా అతివేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన చేయి విరిగి తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న సీపీ వెంటనే స్పందించి, వైద్య ఖర్చుల నిమిత్తం సంక్షేమ నిధి ద్వారా ఆర్థికసాయం ప్రకటించారు. శనివారం హోంగార్డు ఆర్ఐ జానీమియా ఆధ్వర్యంలో బాధితుడు ముజీబ్‌కు రూ.40 వేల చెక్కును అందజేశారు.

విధి నిర్వహణలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా పోలీస్ కమిషనరేట్ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీ గౌస్ ఆలమ్ పేర్కొన్నారు. కష్ట సమయంలో తక్షణమే స్పందించి ఆర్థిక భరోసా కల్పించినందుకు హోంగార్డు ముజీబ్ సీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హ్యారిజన్ యూరప్ కార్యక్రమంలో చేరడానికి భారత్-ఈయూ చర్చలు ముగిశాయి

న్యూఢిల్లీ, నవంబర్ 7:యూరోపియన్ యూనియన్ (ఈయూ) యొక్క ప్రతిష్టాత్మక పరిశోధన మరియు ఆవిష్కరణల కార్యక్రమమైన హ్యారిజన్ యూరప్‌లో భారతదేశం భాగస్వామ్యం కోసం భారత్ మరియు ఈయూ చర్చలు విజయవంతంగా పూర్తి చేశాయి. ఈ కార్యక్రమంతో భారతదేశానికి ఏర్పడిన ఈ అనుబంధం, ఇరుపక్షాల మధ్య దీర్ఘకాలిక సంస్థాగత పరిశోధన సహకార చట్రంలోకి ఒక వ్యూహాత్మక ముందడుగును సూచిస్తుంది. ఇది ఇప్పటికే ఉన్న ఆర్‌డి ప్రాజెక్టులు, సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారంపై భారత్-ఈయూ ఒప్పందం మరియు భారత్-ఈయూ వాణిజ్య మరియు సాంకేతిక మండలి కింద ఉన్న సహకారంపై ఆధారపడి ఉంటుంది.ఈ అనుబంధం భారతీయ పరిశోధకులు, సంస్థలు మరియు పరిశ్రమలకు సహకార పరిశోధన ప్రాజెక్టుల ద్వారా ఈ కార్యక్రమం కింద నిధుల కోసం పిలుపులలో పాల్గొనడానికి, మరియు యూరోపియన్ కన్సార్టియాలు మరియు అత్యాధునిక పరిశోధన మౌలిక సదుపాయాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

## ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు నవంబర్ 21 వరకు గడువు

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి




కరీంనగర్, నవంబర్ 7: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ?2026 ప్రక్రియపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్‌తోపాటు సంబంధిత అధికారులు సమిూకృత కలెక్టరేట్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. గైర్హాజరైన, చిరునామా మారిన, మరణించిన, ద్వంద్వ జాబితాలో ఉన్న ఓటర్లకు సంబంధించి ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు నవంబర్ 21 వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాలను తొలగింపునకు గల కారణాలతో సహా ప్రదర్శించాలని, వాటిని వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఫోన్ నంబర్లు అందుబాటులో ఉన్న ఓటర్లకు వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా ఫారాలు పంపించాలని తెలిపారు. పాత ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) నంబర్ ద్వారా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, యాప్ నుంచి కూడా ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వివరించారు. ఫారం-6 ద్వారా ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు.

కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో సుమారు 77 వేల మంది గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద్వ ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు. అర్హులైన ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.ప్రసూనాంబ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు సరఫరా చేసిన ఇ20 పెట్రోల్ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంది

న్యూఢిల్లీ, నవంబర్ 7:రాష్ట్రంలోని కొన్ని రిటైల్ అవుట్‌లెట్లలో విక్రయించే పెట్రోల్‌లో 26% నుండి 31% వరకు ఇథనాల్ ఉందని కర్ణాటక ప్రభుత్వ ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు మరియు న్యాయ కొలమాన శాస్త్ర విభాగం జారీ చేసిన పత్రికా ప్రకటనను పెట్రోలియం మరియు సహజ వాయువుల మంత్రిత్వ శాఖ గమనించింది.

ఈ విషయమై, మూడు ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఒఒ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మరియు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నివేదించబడిన ఈ వాదనలకు, నిర్దేశించిన చట్టబద్ధమైన మరియు సాంకేతిక ప్రక్రియలకు అనుగుణంగా నిర్వహించిన పరీక్షల మద్దతు లేదని స్పష్టం చేశాయి. కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ఈ మూడు ఒఒఅలు సరఫరా చేసే ఇ20 పెట్రోల్, ఇథనాల్-మిశ్రిత మోటార్ గ్యాసోలిన్ కోసం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ఎం 17021 ప్రమాణాలకు అనుగుణంగా ఉంది.

అక్టోబర్ 2026 కనరత్తు కోసం అనుసరించిన నమూనా సేకరణ విధానం మరియు పరీక్షా పద్ధతిపై కూడా వారు ఆందోళన వ్యక్తం చేశారు.

నిత్యావసర వస్తువుల చట్టం, 1955 క్రింద జారీ చేయబడిన మోటార్ స్పిరిట్ మరియు హై స్పీడ్ డీజిల్ (సరఫరా, పంపిణీ నియంత్రణ మరియు అవకతవకల నివారణ ఉత్తర్వు, 2005, మార్కెటింగ్ క్రమశిక్షణ మార్గదర్శకాలు (ఓఆఉ) 2024తో కలిపి చదివినప్పుడు, నమూనా సేకరణ, నిలుపుదల, పరీక్ష మరియు ఫలితాల కమ్యూనికేషన్ కోసం ఒక నిర్దిష్ట విధానాన్ని నిర్దేశిస్తుంది.

నిర్దేశించిన విధానం ప్రకారం ఆరు ఒక-లీటర్ నమూనాలను సేకరించాలి. వాటిలో రెండు నమూనాలను డీలర్‌కు రసీదుపై అందజేయాలి, రెండు నమూనాలను ఆయిల్ కంపెనీ లేదా విభాగం వద్ద ఉంచుకోవాలి, మరియు మరో రెండు నమూనాలను నియంత్రణ ఉత్తర్వులోని షెడ్యూల్ ఎఎఎ కింద నిర్దేశించిన లేదా అధికారిక గెజిట్‌లో నోటిఫై చేయబడిన ప్రయోగశాలకు పంపాలి. నమూనా లేబుళ్లపై సంయుక్తంగా సంతకం చేయాలి, మరియు పరీక్ష ఫలితాలను నిర్దేశించిన కాలపరిమితిలోగా డీలర్‌కు మరియు ఆయిల్ కంపెనీకి తెలియజేయాలి.

సెప్టెంబర్ 2026 కార్యక్రమంలో సేకరించిన నమూనాలను రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్ ద్వారా నిర్దేశిత OMC ప్రయోగశాలలకు పంపి, OMC 2024 కింద కోరిన నాణ్యతా ప్రమాణాల కోసం పరీక్షించగా, అక్టోబర్‌లో జరిగిన తదుపరి కార్యక్రమంలో ౙఓఅ ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండానే నమూనాలను సేకరించినట్లు సమాచారం. రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్ ద్వారా కోరినప్పటికీ, ౙఓఅలకు సంబంధిత రిటెన్షన్ నమూనాలు, అవుట్‌లెట్‌ల వారీగా పూర్తి వివరాలు లేదా ప్రయోగశాల నివేదికలు కూడా అందలేదు.

నివేదించబడిన ఫలితాలు నియంత్రణ ఉత్తర్వు కింద నిర్దేశించిన ప్రయోగశాలలో నిర్వహించిన పరీక్షలపై కాకుండా, ఒక థర్డ్-పార్టీ ప్రయోగశాల జారీ చేసిన సర్టిఫికేట్లపై ఆధారపడి ఉన్నాయని OMCలు ఇంకా పేర్కొన్నాయి. నివేదించబడిన ఇథనాల్ కంటెంట్‌ను స్వతంత్రంగా ధృవీకరించడానికి అవసరమైన పూర్తి సాంకేతిక వివరాలను ఆ సర్టిఫికేట్లు అందించడం లేదు. ప్రతిరూప నమూనాలు మరియు నిర్దేశిత పత్రాలు లేకపోవడం కూడా

# పెట్రోల్ బంకు కోసం ప్రభుత్వ భూమి లీజుపై లోకాయుక్తకు ఫిర్యాదు

## డిసెంబర్ 3లోగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశం

కరీంనగర్, నవంబర్ 7:జగిత్యాల పట్టణం లోని సర్వే నంబర్ 105లో ఉన్న ప్రభుత్వ భూమిని పెట్రోల్ బంకు కోసం లీజుకు ఇవ్వడంపై మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి తెలంగాణ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం.. 621 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చట్టంలోని 22-ఏ ప్రకారం ఆ భూమిని లీజుకు ఇవ్వకూడదని పేర్కొన్నారు. జీవో ఎంఎస్ 1493, తేదీ 01.12.2007 ప్రకారం ఆ భూమిని ఇళ్ల స్థలాలకు మాత్రమే కేటాయించాలని ఫిర్యాదులో వివరించారు.

నెలకు రూ.72 వేల నామమాత్రపు అద్దె నిర్ణయించడం జీవో 571, తేదీ 14.08.2012కు విరుద్ధమని, ఇది మార్కెట్ ధర కంటే తక్కువని ఆరోపించారు. 1906లో నిజాం ప్రభుత్వం నిర్మించిన సుమారు 120 ఏళ్ల చారిత్రక తహసీల్ కార్యాలయాన్ని పురావస్తు శాఖ అనుమతి లేకుండా కూల్చివేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియ లేకుండా ఆయిల్ కంపెనీకి స్థలం కేటాయించడం వల్ల వెనుక ఉన్న ప్రభుత్వ భూమి వాణిజ్య విలువ దెబ్బతింటుందని తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినప్పటికీ స్పందించలేదని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈ ఫిర్యాదుపై స్పందించిన లోకాయుక్త.. జగిత్యాల జిల్లా కలెక్టర్ (పీఎన్-3) బాధ్యతగల అధికారి ద్వారా నివేదిక సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది.

# గ్రామ పంచాయతీలకు తీపికబురు..

## సొంత ఆదాయంపై ప్రభుత్వ కీలక నిర్ణయం

ఖమ్మం, నవంబర్ 7:తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. గ్రామ పంచాయతీలు పన్నులు, ఇతర రుసుముల రూపంలో సమకూర్చుకునే సొంత ఆదాయాన్ని ఇకపై ప్రభుత్వ ట్రెజరీ ఖాతాలో జమ చేయాల్సిన అవసరం లేదని నిర్ణయించింది. ఈ ఆదాయాన్ని నేరుగా ఆయా గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునేందుకు అనుమతిస్తూ జీవో జారీ చేసింది. ఈ విధానం అక్టోబర్ 9 నుంచే అమల్లోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

గతంలో పంచాయతీల సొంత ఆదాయం ట్రెజరీ ఖాతాలో జమ కావడంతో స్థానిక అవసరాలకు నిధులు వినియోగించుకోవడంలో జాప్యం జరిగేది. తాజా నిర్ణయంతో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, సిబ్బంది వేతనాలు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులను వేగంగా వినియోగించుకునే అవకాశం కలగనుంది.

ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ పెరగడంతో పాటు స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు వెసులుబాటు కలగనుంది. గ్రామీణ పాలన మరింత సమర్థవంతంగా సాగేందుకు ఈ విధానం దోహదపడనుంది.

# పుష్కర పనుల్లో జాప్యానికి తావొద్దు!

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 7:(నేటి నిజం ప్రతినిధి): గోదావరి పుష్కరాలకు (2027) వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మార్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించాలని సూచించారు. మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు.

గోదావరి పుష్కరాల నేపథ్యంలో జగిత్యాల జిల్లా ధర్మపురి తదితర ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. పూర్తయిన పనులు, వివిధ దశల్లో కొనసాగుతున్న పనులు, ఇంకా ప్రారంభం కావాల్సిన వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

## నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



కరీంనగర్, నవంబర్ 7: వీబీజీ రామ్ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం ఓదెల మండలంలోని గోపరపల్లి, హరిపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఓదెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ నిర్వహణ, పథకం అమలు, పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వీబీజీ రామ్ పథకం కింద గ్రామాల్లో చేపట్టే పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లోని సాగునీటి కాలువల పూడికతీత పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువల్లో పూడిక తొలగించడం ద్వారా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించి, సాగునీటి సరఫరా మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి గ్రామంలో స్థానిక అవసరాలను గుర్తించి, ఈ పథకం కింద చేపట్టేందుకు అనువైన పనులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాలను పథకం నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు ప్రతిరోజూ హాజరయ్యే కూలీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కూలీల హాజరు, మస్టర్ రోల్స్ నమోదు, పనుల కొలతలు, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.

చేపట్టిన ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని, పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో అనిల్‌రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు

# నాయకత్వంలో విలువలు మరియు వ్యక్తిగత సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై మొదటి సమావేశం దృష్టి

న్యూఢిల్లీ, నవంబర్ 7:న్యాయ మంత్రిత్వ శాఖ పరిధిలోని శాసన విభాగం, నాయకత్వం, పరిపాలన మరియు వ్యక్తిగత సామర్థ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై తమ అనుభవాలను, వృత్తిపరమైన అంతర్దృష్టులను మరియు దృక్కోణాలను విభాగంలోని అధికారులు మరియు ఉద్యోగులతో పంచుకోవడానికి సీనియర్ అధికారులకు ఒక వేదికను అందించే లక్ష్యంతో ఒక సంభాషణల శ్రేణిని ప్రారంభించింది.

ఈ సిరీస్‌లోని మొదటి సమావేశం 5 నవంబర్ 2026న న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్ 2,లో జరిగింది. ఈ సమావేశానికి శాసన విభాగం అదనపు కార్యదర్శి డా. మనోజ్ కుమార్ అధ్యక్షత వహించారు. శాసన విభాగం అదనపు కార్యదర్శి శ్రీమతి అకాలీ వి. కొంగే, సమర్థవంతమైన నాయకత్వ సూత్రాలపై తన వ్యక్తిగత అనుభవాలను మరియు దృక్కోణాలను పంచుకుంటూ, "నాయకత్వంలో విలువలు మరియు వ్యక్తిగత సామర్థ్యాన్ని మెరుగుపరచడం" అనే అంశంపై ఒక విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు.

ఈ సమావేశంలో, నాయకత్వం అనేది కేవలం అధికార పదవులకు లేదా అధికారిక హోదాలకు పరిమితం కాదని, అది ప్రతి వ్యక్తి తన వ్యక్తిగత ప్రవర్తన, విలువలు మరియు చర్యల ద్వారా ఇతరులను ప్రభావితం చేయగల సామర్థ్యంలో ప్రతిబింబిస్తుందని శ్రీమతి కొంగే నొక్కి చెప్పారు. నాయకత్వం వ్యక్తిగత పరివర్తనతో ప్రారంభమవుతుందని, దానికి దార్శనికత, లక్ష్యం, సమర్థవంతమైన సంభాషణ, జవాబుదారీతనం, సహకారం మరియు ఇతరులను శక్తివంతం చేయడానికి, అభివృద్ధి చేయడానికి నిబద్ధత అవసరమని ఆమె హైలైట్ చేశారు. నాయకత్వం ప్రాథమికంగా అధికారం కంటే సేవలోనే పాతుకుపోయి ఉంటుందని కూడా ఆమె ఉద్ఘాటించారు.నాయకత్వంలో విలువలు మరియు లక్ష్యం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆమె 'లక్ష్యంతో కూడిన నాయకత్వపు పంచభూతాల' భావనను పరిచయం చేశారు. అవి: స్థిరత్వం, సంస్కృతి, సహకారం, సమాజం మరియు జిజ్ఞాస. ఈ సూత్రాలు వ్యక్తులను సమగ్రత, వినయం, నిజాయితీ, కరుణ మరియు జవాబుదారీతనం వంటి విలువలను స్థిరంగా ఆచరించడానికి; సానుకూల మరియు స్ఫూర్తిదాయకమైన సంస్థాగత సంస్కృతిని పెంపొందించడానికి; వారి ప్రత్యేకమైన బహుమతులు, అభిరుచులు, ప్రతిభ, సామర్థ్యాలు మరియు వనరులను గుర్తించి, అర్థవంతమైన సహకారాల కోసం ఉపయోగించుకోవడానికి; విస్తృత సమాజం పట్ల బాధ్యతా భావాన్ని పెంపొందించుకోవడానికి; మరియు ఎల్లప్పుడూ జిజ్ఞాసతో, అభిప్రాయాలను స్వీకరించే తత్వంతో, నిరంతర అభ్యాసానికి కట్టుబడి ఉండటానికి ప్రోత్సహిస్తాయని ఆమె వివరించారు.

# గంజాయి కేసులో నలుగురు అరెస్ట్..

## ఇద్దరు ప్రధాన నిందితుల కోసం గాలింపు!

## ఒడిశా సరిహద్దు నుంచి గంజాయి తెచ్చి విక్రయించేందుకు యత్నం




సూర్యాపేట, నల్గొండ, నవంబర్ 7: గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు.

శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ రామచంద్రగౌడ్ సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం చివ్వెంల రహదారిలోని అమ్మ గార్డెన్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. పోలీసులను గుర్తించిన కొందరు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా, నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయించేందుకు ఇద్దరు ప్రధాన నిందితులు బొంత అవినాష్, సోమపంగు నాని వర్ధన్ ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఈ వ్యవహారానికి నలుగురు డబ్బులు సమకూర్చినట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో సూర్యాపేటకు చెందిన రూపాని సందీప్ (20), బొడ్డు భరత్ (21), పులుసు సాయి విశాల్ గౌడ్, శీలం శ్రీకాంత్ లింగయ్య (24)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న ఇద్దరు ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు.



# దీపావళి పర్వదిన విశిష్టత



భారతదేశం వసుదైక కుటుంబం పురాణకాలం నుండి ఆచార సంప్రా దాయ లకు పుట్టినిల్లు. అటు వంటి ఆచారాలలో మనం పాటించే వాటిలో పండుగలు ముఖ్యమై నవి. అలాంటి పండుగలలో దీపావళి ఒకటి .జగతిని జాగృత పరచే చైతన్యదీప్తుల శోభావళి దీపావళి,

ఈ దీపావళి పండుగ ఆశ్వీయు జ మాసం చతుర్దశి నాడు నరక చతుర్దశిగా మరుసటి దినం అమ వాస్యనాడు దీపావళిగా జరుపుకుం టారు. ద్వాపరయుగం నుండి ఈ పండుగ జరుగుతుంది. పండుగ పూర్వకథని గమనిస్తే కృతయు గంలో హిరణ్యాక్షుడు అనే రాక్షసు డు వర గర్వంతో సాధుజనులను పీడించే వాడు. తన అహంకారంతో భూదేవిని ఎత్తుకెళ్ళి పాతళంలో నాచాడు. ఆగ్రహించిన విష్ణుమూర్తి దశవతా రాలలోని మూడవ వతారం అయిన వరాహస్వామి వతారంలో వెళ్ళి పాతాళంలో హిరణ్యాక్షుడుతో యుద్ధం చేసి భూదేవిని రక్షించాడు, అప్పుడు వరాహస్వామి భూమాత మోహానికి గుర్తుగా వారికి జన్మించి నవాడు నరకాసురుడు. వరాహస్వామి భూమాత నిషిద్ధసమయంలో కలవ ం వలన అసురనంద్యా సమ యంలో జన్మించడంతో నరకాసు రుడికి పుట్టుకతో రాక్షస లక్షణాలతో జన్మించాడు. ఇది

తెలిసిన భూమాత అతన్ని విష్ణుమూర్తి సంహరిస్తాడని తన బిడ్డ చావు తన చేతిలోనే ఉండాలని వరం విష్ణుమూర్తి వద్ద వరం తీసు కుంటుంది. తర్వాత నరకాసురుడిని జనకుడు అనే రాజుకి అప్ప జెప్పి విద్యాబుద్ధులు నేర్పిం చమంటుంది భూమాత, జనకుడు నరకాసురుడికి మంచి విద్యాబుద్ధులు నేర్పిం చి రాజును చేస్తాడు. నరకుడు కామాఖ్యను రాజధానిగా చేసుకొని ప్రాగ్జ్యోతిష్యపురము (ప్రస్తుతం అది అస్సాంలోని గౌహతి ప్రాంతం.) అనే రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు. కామాఖ్యలోని అమ్మవారిని తల్లిలాగ భావిస్తు చక్కగా పూజచేసేవాడు. తన రాజ్యము లోని ప్రజలందరిని ఎంతో చక్కగ పరిపాలించేవాడు. ఈ విధముగా కొన్ని యుగాలు గడిసిపోయాయి. తర్వాత ద్వాపరయుగములో, అతనికి పక్క రాజ్యమైన శోణితపుర ముకు రాజైన 'బాణాసురునితో "స్నేహము ఏర్పడుతుంది. బాణాసురుడు స్త్రీలోలుడు. వారిపై బలాత్కారం చేసేవాడు. అతని దృష్టిలో స్త్రీ ఒక భోగవస్తువు. అతనితో నరకాసురుడు స్నేహం చేశాడు. అతని ప్రభావము చేత నరకాసురుడు మెల్లగా అమ్మవారి పూజ ఆపివేశాడు. ఇంకా అతనిలో పుట్టుకతో వచ్చిన రాక్షస లక్షణాలు బయటకి వచ్చాయి. నరకాసురుడు కామ పిశాచి అయ్యి ప్రపంచములోని ఇతర రాజ్యాల మీద దండయాత్ర చేసి ఆయా రాజ్యాలలోని రాజకుమార్తెలందరిని బలవంతముగా ఎత్తుకొచ్చి తన రాజ్యములో బంధించి

వివాహమాడదలిచాడు. ఆ విధముగా 16,0000 మంది రాకుమార్తెలను బంధించాడు. వరాహస్వామి దేవేరి-భూదేవికి కలిగిన సంతానమే 'నరకాసురుడు'. దేవపుత్రుడే అయినా.. పుట్టిన వేళా విశేష ఫలితంగా నరకాసురుడిలో రాక్షసత్వం నిండిపోతుంది. తరువాతి కాలంలో నరకాసురుడు 'కామ రూపాధిపతి'గా మారతాడు. తనను తాను అత్యంత బలవంతుడిగా భావించుకుంటాడు. వరగర్వంతో సకల లోవాసులను... దేవతలనూ విడిచి పెట్టకుండా అందరినీ హింసించడం ప్రారంభిస్తాడు. దీంతో నరకాసురుడి ఆగడాల నుంచి రక్షించమని బాధితులు దైవాన్ని స్మరిస్తారు. చివరి? నరకాసురుడు స్వర్గంపై దండ యాత్ర చేస్తాడు. స్వర్గాధిపతి ఇంద్రుడిని తరిమివేసి స్వర్గాన్ని ఆక్రమిస్తాడు. ఈ విధంగా నరకాసురుడు కృతయుగం నుండి ద్వాపర యుగం వరకు అందరినీ హింసించసాగాడు.

ద్వాపర యుగంలో విష్ణు మూర్తి శ్రీకృష్ణుడుగా భూదేవి సత్య భామగా జన్మించారు. నరకాసు రుడు యొక్క దుశ్చర్యలు మితిమీరి పోవడంతో శ్రీకృష్ణుడు సత్యభామ సమేతుడై నరకుడిపైకి యుద్ధానికి వెళ్ళాడు. వారి మధ్య యుద్ధం భయంకరంగా సాగింది.

నరకాసురుడి బాణం తగిలి శ్రీకృష్ణుడు మూర్ఛపోతాడు. అప్పుడు సత్యభామ నరకాసురుడితో ఘోర యుద్ధం సాగిస్తుంది. ఇలా ఈ భీకర యుద్ధంలో సత్యభామ చేతిలో నరకాసురుడు మరణిం చాడు. అప్పుడు సత్యభామకి కృతయుగంలో వరాహస్వామి తనకి జన్మించినవాడు నరకాసు రుడు. అని తన బిడ్డను తానే చంపానని దుఃఖించి నా కుమారు డిని ఈ లోకం గుర్తుంచుకునేటట్లు చేయమని. శ్రీకృష్ణుడిని కోరండంతో నరకాసు రుడు ఆశ్వయుజ బహుళచతుర్దశి నాడు అంత మవ్వడంతో ప్రతియేడు ఆశ్వయు జమానంలో వచ్చే చతుర్దశిని నరకచతుర్దశిగా జరుపుకుంటారని ఆయన సత్యభామకి వరమి చ్చాడు.దీపాలను వెలిగించి సంబ రాలను జరుపుకుంటారు. అప్పటి నుంచి 'దీపావళి' పండుగ జరుపు కోవడం మన ఆచారమైనట్లు మన పురాణాలకథనం. ఈ విధంగా చెడుపై మంచి సాధించిన విజ యానికి గుర్తుగా దీపావళి నాటి నుండి తమ కష్టాలు తొలిగి పోయాయని సంతోషించి ప్రజలు అనువాస్య ముందురోజు నరకచ తుర్దశిగా మరునాడు అమవాస్య రోజు దీపావళిగా జరుపుకు ంటారు.

పండుగ నీతి: పిల్లలు పెద ద్రోవ పట్టినప్పుడు తల్లిదండ్రులు వారిని శిక్షించి మంచి తెలపవచ్చని, అలాగే చెడ్డవారితో స్నేహం చేయరాదని, దుష్టులకు అంతం తప్పదని తెలుపుతుంది.



సేకరణ: -డి.అమీర్
కొమ్మేమర్రి గ్రామం,
నంద్యాల జిల్లా
తెలుగు ఉపాధ్యాయులు
9642480702

# వైభవంగా బొమ్మగుండేశ్వర్ మహారాజ్ విగ్రహావిష్కరణ!

కామారెడ్డి, నవంబర్ 7:(నేటినిజం ప్రతినిధి): జుక్కల్ మండలం మొహ్మదాబాద్ గ్రామంలో మహాత్మా బొమ్మగుండేశ్వర్ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా



జరిగింది. కురుమ కుల సంప్రదాయాల ప్రకారం వేదమంత్రాల నడుమ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ వేడుకకు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కురుమ సంఘం పెద్దలు, కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విగ్రహావిష్కరణకు ముందు మహిళలు పూర్ణకుంభాలు, మంగళహారతులతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.

కురుమ కులస్తుల డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం నిర్వహించిన సమావేశంలో అతిథులను కురుమ సంఘం ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుర్నర్ శకుంతల బాలుసార్, ఖండేబల్లూర్ సర్పంచ్ చాకలి కృష్ణ, పెద్దగుల్ల సర్పంచ్ మాధవరావు దేశాయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ దేశాయ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కె. సాయగౌడ్, వివిధ పార్టీల నాయకులు, కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి కురుమ కులస్తులు, ప్రజలు భారీగా తరలిరావడంతో మొహ్మదాబాద్ గ్రామం జనసంద్రంగా మారింది. కార్యక్రమ విజయవంతానికి గ్రామ కురుమ సంఘం ప్రతినిధులు అంజుగొండ మహారాజ్, ఖండుగొండ, హన్మ గొండ, బల్‌దేవ్ ఏర్పాట్లు చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**జనసంద్రంగా మారిన మొహ్మదాబాద్..**
**భారీ ఊరేగింపు, అన్నదాన కార్యక్రమం**

ఆధ్వర్యంలో గొంగళ్లతో సన్మానించారు. భక్తులు, గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గౌడ సంఘం ఆత్మగౌరవ భవనానికి రూ.5 కోట్ల నిధులు!

## నిధుల మంజూరుపై హర్షం..

**ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు ప్రతినిధుల కృతజ్ఞతలు**



నిజామాబాద్, నవంబర్ 7:గౌడ సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడంపై గౌడ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గౌడ సామాజిక వర్గ ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ భవనం సామాజిక వర్గ అభ్యున్నతికి, సంఘటిత శక్తికి కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, పీపీ దయాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీలు సత్యం గౌడ్, రామారావు గౌడ్, చక్రవర్తి గౌడ్, రామన్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పేదలకు వృద్ధులకు టేక్ కేర్ సెంటర్లు

**తల్లిపాల కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

మహబూబ్‌నగర్, నవంబర్ 7: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా మహిళలకు తల్లిపాలు సెంటర్ ను ఇచ్చేందుకు ప్రారంభించామని జిల్లా కలెక్టర్ ఏమంత కేశవ్ పాటిల్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు.

శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కేర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఏమంత కేశవ్ పాటిల్ నాగర్ కర్నూల్ శాసనసభ్యులు లు డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు మహిళలకు వృద్ధులకు అండగా ఉంటున్నదని అందుకోసం వారి ఆరోగ్యం సంక్షేమం భోజన వసతుల కోసం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో మూడు చోట్ల ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మార్వో కార్యాలయంలో వృద్ధుల కేర్ సెంటర్ జిల్లా ఆసుపత్రిలో మహిళల తల్లిపాల కేర్ సెంటర్ ప్రారంభిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ప్రజల కోసం మహిళల కోసం ప్రత్యేకించి వారి రక్షణ పట్ల జాగ్రత్తలు తీసుకొని వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నందని అదేవిధంగా వృద్ధులకు కూడా ఇబ్బంది కలగకుండా కేర్ సెంటర్ ఏర్పాటు చేశామని దీనిని మహిళలు వృద్ధులు పేదలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు.

# అధిక ధరలకు నిత్యావసర సరుకుల విక్రయాలు..

## వ్యాపారులకు అధికారుల హెచ్చరిక!

**26 కిలోల బస్తాలో 24 కిలోలే బియ్యం..**
**రూ.3 వేలకు 25 కిలోల రైస్ బ్యాగ్ విక్రయం**




వరంగల్, నవంబర్ 7: నిత్యావసర సరుకులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు, కొలతల శాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి విశ్వేశ్వర్ హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖ, వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బియ్యం, నిత్యావసర సరుకుల దుకాణాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పలు దుకాణాల్లో సన్నబియ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. 26 కిలోలుగా ముద్రించిన బస్తాను తూకం వేయగా 24 కిలోలే ఉన్నట్లు తేలింది. మరోచోట 25 కిలోల రైస్ బ్యాగ్‌ను రూ.3 వేలకు విక్రయించినట్లు గుర్తించి స్థానికుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. పప్పులు, వంట సామగ్రి, నూనెలను సైతం అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు.

ఈ సందర్భంగా విశ్వేశ్వర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో సాకుతో పాత సరుకులను కొత్త ధరలకు విక్రయించడం, ఎమ్మార్పీ కంటే అధిక ధరలు వసూలు చేయడం చట్టవిరుద్ధమన్నారు.

మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే సరుకులు విక్రయించాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలు, నిబంధనల ఉల్లంఘనలపై తనిఖీలు కొనసాగించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి జాటోత్ రమేష్ నాయక్, సివిల్ సప్లై స్టేట్ టాస్క్‌ఫోర్స్ సీఐ జె. వసంత్‌కుమార్, వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ విఁజమూరు సుధాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి రూ.కోటి పరిహారం

## ఎస్‌బీఐ పోలీస్ శాలరీ ప్యాకేజీ ద్వారా బీమా పరిహారం

మహబూబ్‌నగర్, నవంబర్ 7:: విధి నిర్వహణలో అకస్మాత్తుగా మృతిచెందిన ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబుల్ రాజు కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.కోటి బీమా పరిహారాన్ని అందించింది. పోలీస్ శాలరీ ప్యాకేజీ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.కోటి విలువైన చెక్కును జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

గత ఆగస్టు నెలలో కొల్లాపూర్ సీఎం బందోబస్తు విధులు ముగించుకుని నాగర్ కర్నూల్‌కు తిరిగి వస్తున్న సమయంలో ఏఆర్ కానిస్టేబుల్ రాజు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందారు. ఆయనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పోలీస్ శాలరీ ప్యాకేజీ ఖాతా ఉండటంతో బీమా నిబంధనల ప్రకారం బ్యాంకు యాజమాన్యం రూ.కోటి పరిహారాన్ని మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కానిస్టేబుల్ రాజు లేని లోటు కుటుంబానికి తీర్చలేనిదని పేర్కొన్నారు.

ఇలాంటి క్లిష్ట సమయంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎస్‌బీఐ పోలీస్ శాలరీ ప్యాకేజీ ద్వారా లభించిన పరిహారం కుటుంబానికి ఆర్థికంగా కొంత ఆసరాగా నిలుస్తుందని తెలిపారు.

ప్రతి పోలీసు సిబ్బంది పోలీస్ శాలరీ ప్యాకేజీతో పాటు ఆరోగ్య బీమా కూడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో కృష్ణయ్య, ఆర్ఐ రాఘవరావు, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, జిల్లా పోలీస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రమాదకారకాలైన టపాసుల పట్ల అవగాహన అవసరం



టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం. లోనే వెదురు (బాంబూ) టపాకాయలు వాడినట్లు ఆధారాలు ఉన్నాయి. దాన్ని చైనా బాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కని పెట్టేంత వరకు

వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్ పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పోటాషియం నైట్రేట్ ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. దీని తరువాత చేసేవారు అందుకే టపాసులకు బాజు పేరు స్థిరపడి పాయింది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి.

మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించివుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70% శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవు తున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16 సం.లోపు వారు 30% మంది వున్నారు. అందులో 90% మంది ఆడ పిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు.

చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధ పడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్ని వున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేక పోతున్నారు.

1991లో శివకాశిలో ఓ ఫ్యాక్టరీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7 మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయ పడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగి వుంటాయి.

టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసీబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాట కూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాట కూడదు. కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు.

ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడు తున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్ళుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం.

దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చ కూడదు. ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటిపై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్ లను వాడి టపాకాయలను వెలిగించ కూడదు.

శానిటైజర్ లకు తొందరగా మండే స్వభావం ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీపావళి రోజు శానిటైజర్ లను వాడక పోవడం మంచిది.టపాకాయలపై ఇచ్చిన సలహాలు సూచనలను ఖచ్చితంగా చదివి పాటించాలి. మంటలు అంటుకునే ప్రదేశాలు... కరెంటు తీగలు, ఎండు గడ్డి, పూరి గుడిసెలు ఉన్న ప్రదేశాలలో బాణా సంచాలు కాల్చ కూడదు.

టపాకాయలను కాల్చి వాటిని అలాగే రోడ్డు మీద పడేయడం వల్ల ఆ దారి వెంట వెళ్లే వారికి వాటి నుంచి ప్రమాదం కలగవచ్చు. ఒక బకెట్లో ఇసుక పెట్టుకొని అందులో కాల్చిన కాకర పువ్వులను, టపాకాయలను వేయడం మంచిది.

బాణా సంచాలను కాల్చేటప్పుడు ముందస్తు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీటిని పక్కన ఉంచుకోవాలి. చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గరే ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పించాలి. వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు.

చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళు పోసుకుని గార్గిలింగ్ చేయాలి.

గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరు పోయరాదు. తర్వాత ధారగా పోయాలి లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది.

కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించడానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టు కట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాయమైన కంటిని కప్పు లేదా షీల్డుతో కప్పి డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళాలి. రసాయనాలు కంట్లో పడితే కంటిని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కంటిని రుద్దకుండా దోసిలితో నీటిని తీసుకుని కంటికి తగిలేటట్లు చేస్తూ శుభ్రం చేయాలి.

టపాసుల వినియోగాన్ని తగ్గించాలి. అధిక శబ్దాలు వెలువరించే టపాసులు కాల్చకూడదు. టపాసులు పర్యావరణానికి ప్రమాదకారకాలు. టపాసుల కోసం డబ్బు వృథా చేయవద్దు. వెలుగులు నింపే దీపాలతో దీపావళి చేసుకుందాం. పర్యావరణ పరిరక్షణ దీపావళిని జరుపుకుందాం.



**-రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# ఎమ్మెల్యే, ఎంపీకి సర్పంచ్‌ల ఆత్మీయ స్వాగతం!

వరంగల్, నవంబర్ 7:అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యలను స్టేషన్ ఘన్‌పూర్ మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు శనివారం హన్మకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీకి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జూలుకుంట్ల శిరీషారెడ్డి, పోలేపల్లి సంపత్‌రెడ్డి, పురుమాని కోమల ఐలోని, జోగు సంపత్, మందపురం రాణి అనిల్, మంతెన హరిత ఇంద్రసేనరెడ్డి, ముక్కెర స్వరూప రవి యాదవ్, పనికర సోమయ్య, గుర్రపు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం..

## మరొకరికి తీవ్ర గాయాలు.. ప్రాణాపాయ స్థితిలో బాధితుడు



మంచిర్యాల, నవంబర్ 7: మంచిర్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హాజీపూర్ మండలం గుడిపేట పోలీస్ బెటాలియన్ పెట్రోల్ బంక్ ఎదుట శనివారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు.ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్తుండగా.. వెనుక నుంచి వచ్చిన లారీ వారిని ఢీకొట్టింది.. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దీపావళి పండుగ వేళ ఈ ఘటన మూడు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# భార్యను హత్య చేసి గోదావరిలో పడేసిన భర్త

## పోలీసుల గాలింపులో గుర్తించిన భవాని మృతదేహం




ఖమ్మం, నవంబర్ 7:కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన మహిళ అదృశ్యం కేసులో పోలీసులు కీలక విషయాలను వెలుగులోకి తెచ్చారు. భవాని అనే మహిళ కనిపించడం లేదంటూ ఆమె సోదరి గుండారపు స్వరూప 2026 నవంబర్ 6న ఫిర్యాదు చేయడంతో త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 205/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో భవాని భర్త బోడా నరేందర్ (30), ఏఆర్‌పీసీ-623, గోలియాతండా, టేకులపల్లి మండలం, పోలీసుల విచారణలో తన భార్యను హత్య చేసినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. నవంబర్ 3వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో తన అద్దె ఇంటిలో భార్య భవానిని హత్య చేసినట్లు నిందితుడు తెలిపాడు. అనంతరం మృతదేహాన్ని తెల్లని సంచిలో ఉంచి తన స్వగ్రామమైన గోలియాతండాకు తీసుకెళ్లి, తండ్రి హరిలాల్ సహాయంతో వ్యవసాయ పొలంలో దాచిపెట్టినట్లు వెల్లడించాడు.ఆ తర్వాత నవంబర్ 4వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో తండ్రి సహాయంతో మృతదేహాన్ని మోటార్ సైకిల్‌పై భద్రాచలం గోదావరి వంతెన వద్దకు తీసుకెళ్లి నదిలో పడవేసినట్లు విచారణలో తెలిపాడు. నేరానికి సంబంధించిన ఆధారాలను మాయం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు తెలిపిన వివరాల ఆధారంగా పోలీసులు పంచుల సమక్షంలో గోదావరి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి భవాని మృతదేహాన్ని గుర్తించారు.ఈ కేసులో నిందితుడు బోడా నరేందర్‌ను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెలికితీసేందుకు తదుపరి దర్యాప్తు కొనసాగుతోందన్నారు. నేరంలో ప్రమేయం ఉన్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఐపీఎస్ తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, చుంచుపల్లి సీఐ ఆర్.వెంకటేశ్వర్లు, త్రీ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, వన్ టౌన్ సీఐ జితేందర్, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయ్ సింహారెడ్డి, త్రీ టౌన్ ఎస్ఐ రమేష్‌తోపాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# విద్యార్థులు ఆటల వైపు అడుగులు వేయాలి:

## కలెక్టర్ బి. చంద్రశేఖర్

### మేకల అభినవ్ స్టేడియంలో కలెక్టర్ ఎలెవన్-ఎస్పీ ఎలెవన్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

నల్గొండ, నవంబర్ 7: నేటి బాల్యం సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల మాయలో చిక్కుకుని విలువైన సమయాన్ని వృథా చేసుకుంటోందని, విద్యార్థులు వాటికి దూరంగా ఉంటూ క్రీడల వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. పిల్లల్లో ఆరోగ్యకరమైన ఆలోచనా విధానం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో శనివారం కలెక్టర్ ఎలెవన్, ఎస్పీ ఎలెవన్ జట్ల మధ్య నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు స్వయంగా బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా 10 నుంచి 18 ఏళ్ల వయసున్న పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ మ్యాచ్ నిర్వహించినట్లు తెలిపారు.

సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు అలవాటుపడుతున్న పిల్లలు తోటి వారితో కలిసిమెలిసి ఉండటం, మాట్లాడటం తగ్గించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం, స్నేహభావం పెంపొం దుతాయని పేర్కొన్నారు. నిత్యం విధుల్లో బిజీగా ఉండే అధికారులు సైతం ఇలాంటి పోటీల ద్వారా తమలోని క్రీడా ప్రతిభను వెలికితీసుకోవచ్చన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పో12 ఓవర్ల పాటు జరిగిన మ్యాచ్‌లో ఎస్పీ ఎలెవన్ జట్టు 118 పరుగులు చేయగా, కలెక్టర్ ఎలెవన్ జట్టు 107 పరుగులకే పరిమితమైంది. దీంతో ఎస్పీ జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు కలెక్టర్ ట్రోఫీ అందజేశారు. ఉత్తమ బౌలర్‌గా ఇరుగు రవి, ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా శ్రీరామ్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా హరిబాబు బహుమతులు అందుకున్నారు.

అనంతరం కలెక్టర్, ఎస్పీ, స్థానిక కార్పొరేటర్ సుభాష్ కలిసి భారతీయ స్టేట్ బ్యాంకు సీఎస్ఆర్ నిధులు రూ.1.80 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు

. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, కార్పొరేటర్ సుభాష్, ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ పద్మ బాబుగౌడ్, చీఫ్ మేనేజర్ శ్రీరాములు, కలెక్టరేట్ బ్రాంచ్ మేనేజర్ ఆర్. సౌమిత, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, కామెంటేటర్ గిరిబాబు, ఫిజియోథెరపిస్ట్ వెన్యా, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బాధితులతో గౌరవంగా వ్యవహరించాలి..

### పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెంచాలి!
### నిందితులకు శిక్ష పడేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టాలి
### రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

కరీంనగర్, నవంబర్ 7: (నేటినిజం ప్రతినిధి) పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో సిబ్బంది గౌరవప్రదంగా, సున్నితంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. బాధితులకు భరోసా కల్పిస్తూ పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆదేశించారు.

శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానాల్లో సమర్పించాలని సూచించారు. సాక్షుల హాజరు, సకాలంలో చార్జిషీట్ల దాఖలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం ద్వారా శిక్షల శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. పెండింగ్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని, మూడేళ్ల అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్లపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. కోర్టు సమన్లను సకాలంలో అందజేసి, వివరాలను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు.

బాధితులకు న్యాయం చేయడం, సాక్షులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు.



అనంతరం పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన కోర్టు డ్యూటీ సిబ్బంది, లైజనింగ్ అధికారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, తాండూర్ సీఐ దేవయ్య, సీసీఆర్బీ ఎస్ఐలు ఉపేందర్, వి. నీత, సీసీ సందీప్, కోర్టు డ్యూటీ సిబ్బంది, లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఓట్ల తొలగింపుపై ఆధారాలు ఉన్నాయని చెబుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వాటిని పార్లమెంట్‌లో నిరూపించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సవాల్ విసిరారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు తెలిపారు. ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియపై రాహుల్ గాంధీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

హైదరాబాద్ పర్యటన సందర్భంగా అమిత్ షా ఈ అంశంపై రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్ విసిరారని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఓట్ల తొలగింపునకు సంబంధించి రాహుల్ వద్ద ఏవైనా ఆధారాలు ఉన్నా, సందేహాలు ఉన్నా పార్లమెంట్‌కు వచ్చి చర్చించాలని అమిత్ షా కోరినట్లు వివరించారు.

అయితే, ఇప్పటివరకు రాహుల్ గాంధీ ఈ సవాల్‌పై స్పందించలేదని రామచందర్‌రావు ఆరోపించారు. పార్లమెంట్‌ను ఎదుర్కొనేందుకు ఆయన సిద్ధంగా లేరని విమర్శించారు. ప్రతిపక్ష

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hydera bad-500020. Telang ana. 'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93.
E-mail :netinijam93 @gmail.com.